నమస్తే తెలంగాణ
నిపుణ
Guide to Excellence
www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna
nipuna
Every Wednesday Free Supplement
07.
30 అక్టోబర్ 2024
పేజీలు 8

**జీడీపీ వృద్ధి రేటు**

2024–25లో భారత జీడీపీ వృద్ధి రేటు 7.2% ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది. వినియోగం, పెట్టుబడి సమృద్ధిగా ఉన్న నేపథ్యంలో వృద్ధి రేటు ద్రవ్య వేగాన్ని అందుకుందని అభిప్రాయపడింది. సీపీఐ ద్రవ్యోల్బణం 4.5% ఉండవచ్చని వెల్లడించింది.

**ఆర్టీఐ మ్యూజియం:** రాజస్థాన్‌లోని బెవార్ వద్ద సమాచార హక్కు చట్టం మ్యూజియాన్ని నిర్మించనున్నారు. ఈ హక్కు సాధన కోసం తొలిసారి ఉద్యమం ప్రారంభమైంది ఇక్కడే.

# కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి పేర్కొన్న నాలుగు కులాలు ఏవి?

## సామాజిక నిర్మితి, అంశాలు, ప్రభుత్వ విధానాలు

గ్రూప్స్ 2, 3 ప్రత్యేకం

సోషియాలజీ

1. **స్టేట్‌మెంట్స్**
ఎ. Who were the shudras (శూద్రులు ఎవరు?) అనే గ్రంథాన్ని మహాత్మాజ్యోతిబాపూలే రచించారు
బి. Annihilation of Caste అనే గ్రంథాన్ని అంబేద్కర్ రచించారు
సి. ఏఆర్ దేశాయ్, డీపీ ముఖర్జీ వంటి సామాజిక శాస్త్రవేత్తలు భారతీయ మార్క్సిస్ట్ దృక్పథంతో అధ్యయనం చేశారు
సరైన సమాధానాన్ని గుర్తించండి?
1) ఎ సరైనది, బి, సి తప్పు
2) ఎ తప్పు, బి, సి సరైనవి
3) ఎ, బి సరైనవి, సి తప్పు
4) ఎ, బి తప్పు, సి సరైనది

2. **కొన్ని ప్రత్యేక సందర్భాల్లో బహు భార్యత్వాన్ని కూడా అనుమతించిన చట్టం?**
1) భారతీయ క్రైస్తవ వివాహ చట్టం- 1872
2) బాల్యవివాహ నిషేధ చట్టం- 1929
3) ప్రత్యేక వివాహ చట్టం- 1954
4) హిందూ వివాహ చట్టం- 1955

3. **ఇస్లాం సంప్రదాయం ప్రకారం వివాహ సమయంలో భర్త భార్యకు ఇచ్చే ధనం వెంటనే చెల్లిస్తే మెహర్ ముఅజ్జల్ అంటారు. ఈ ధనాన్ని కొంత కాలం తర్వాత చెల్లిస్తే ఏమని పిలుస్తారు?**
1) మెహర్ మువజల్ 2) మెహర్ కజ్జల్
3) మెహర్ కల్నివల్ 4) మెహర్ కరిముల్

4. **మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మహిళల భాగస్వామ్యం 2019–20లో 54.8 శాతం ఉండగా 2023–24లో ఎంత శాతానికి పెరిగింది?**
1) 56.8 2) 58.9
3) 62.85 4) 65.29

5. **2024–25 కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక మంత్రి దేశంలో నాలుగు కులాలు మాత్రమే ఉన్నాయని పేర్కొన్నారు. ఆ నాలుగు కులాలు ఏవి?**
1) పేదలు, మహిళలు, గిరిజనులు, రైతులు
2) పేదలు, షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన తరగతులు
3) మహిళలు, బాలలు, రైతులు, యువత
4) పేదలు, మహిళలు, యువత, రైతులు

6. **మహిళల రక్షణకు దోహదపడే ఏ అంశం పురుషులను వివిధ రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నదనే చర్చల నేపథ్యంలో లీగల్ టెర్రరిజంగా పరిగణించబడుతున్నది?**
1) గృహహింస నిరోధక చట్టం- 2005
2) నిర్భయ చట్టం- 2013
3) ఐపీసీ సెక్షన్ 478(సి)
4) ఐపీసీ సెక్షన్ 498(ఎ)

7. **ఉస్మానియా యూనివర్సిటీలో విద్యార్థినులు, ఉద్యోగుల రక్షణ కోసం రూపొందించిన సాఫ్ట్‌వేర్ (యాప్)?**
1) లైఫ్ ఆఫ్ ఉమెన్ 2) లైఫ్ ఆఫ్ గర్ల్
3) లైఫ్ ఆఫ్ ఉస్మానియా
4) ప్రొటెక్షన్ ఆఫ్ ఉమెన్

8. **సిక్కు మతంలోని నైతిక నియమావళి ప్రకారం సిక్కులు తాము సంపాదించిన ధనంలో ఎన్నోవంతు సమాజ సంక్షేమం కోసం దానం చేయాలి?**
1) 1/2వ వంతు 2) 1/5వ వంతు
3) 1/10వ వంతు 4) 1/20వ వంతు

9. **'ట్రైబల్ సిచువేషన్ ఇన్ ఇండియా' అనే గ్రంథాన్ని రచించిన సామాజిక శాస్త్రవేత్త?**
1) వెన్నెలకంటి రాఘవయ్య
2) హైమన్ డార్ఫ్ 3) ఎస్‌సీ దూబే
4) డా. రాధాకృష్ణ అయ్యర్

10. **స్టేట్‌మెంట్స్**
ఎ. 2002లో రూపొందించిన 86వ రాజ్యాంగ సవరణ చట్టం ఆధారంగా రాజ్యాంగంలో కొత్తగా నిబంధన 21–ఎ ను ప్రవేశపెట్టారు
బి. దేశంలో ప్రాథమిక విద్యాకల్పనను ప్రాథమిక హక్కుగా గుర్తించారు
1) ఎ సరైనది, బి తప్పు
2) ఎ తప్పు, బి సరైనది
3) ఎ, బి తప్పు 4) ఎ, బి సరైనవి

11. **జతపర్చండి?**

| అంశం | సంవత్సరం |
|---|---|
| ఎ. గురుపాద స్వామి కమిటీ | 1. 1988 |
| బి. జాతీయ బాలకార్మిక ప్రాజెక్ట్ | 2. 2016 |
| సి. జాతీయ బాలకార్మిక విధానం | 3. 1987 |
| డి. బాలకార్మిక నిషేధ (సవరణ) చట్టం | 4. 1979 |

1) ఎ–1, బి–2, సి–3, డి–4
2) ఎ–4, బి–3, సి–2, డి–1
3) ఎ–4, బి–1, సి–3, డి–2
4) ఎ–3, బి–2, సి–4, డి–1

12. **సరికాని అంశాన్ని గుర్తించండి?**
1) విద్యాహక్కు చట్టం- 2009
2) నిబంధన 39(ఎఫ్) ప్రకారం బాలలు నైతికంగా, భౌతికంగా దోపిడీకి గురికాకుండా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
3) బాలనేరస్థుల న్యాయ (సంరక్షణ, రక్షణ) చట్టం- 2015
4) గనుల చట్టం- 1956

13. **తెలంగాణ సామాజిక ఆర్థిక ముఖచిత్రం- 2024 ప్రకారం రాష్ట్రంలో ప్రసూతి మరణాల రేటు ప్రతి లక్ష సజీవ జననాలకు, శిశు మరణాల రేటు ప్రతి వెయ్యి సజీవ జననాలకు వరుసగా..**
1) 43, 21 2) 45, 25
3) 46, 22 4) 44, 22

14. **రాష్ట్రంలో మహిళా సాధికారతలో భాగంగా అందుబాటులో ఉన్న సేవలు?**
ఎ. ఉమెన్ హెల్ప్‌లైన్
బి. సఖి వన్ స్టాప్ సెంటర్స్
సి. స్వధార్ గృహాలు
డి. ఉజ్వల హోమ్స్
ఇ. స్టేట్ హబ్ ఫర్ ఉమెన్ ఎంపవర్‌మెంట్
1) ఎ, బి, సి 2) ఎ, బి, సి, డి, ఇ
3) ఎ, బి, సి, డి 4) ఎ, డి, ఇ

15. **రాష్ట్రంలో ప్రతి నెలా పెన్షన్ పొందుతున్న వికలాంగులు, వృద్ధుల సంఖ్య?**
1) 4.96 లక్షలు, 15.42 లక్షలు
2) 4.98 లక్షలు, 15.82 లక్షలు
3) 5.22 లక్షలు, 16.80 లక్షలు
4) 6.50 లక్షలు, 17.25 లక్షలు

16. **రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మిషన్ శక్తి పథకంలో అంతర్భాగంగా ఉన్న పథకాలు?**
1) మహిళల ఆర్థిక స్వావలంబన, రాజకీయ సాధికారత
2) మహిళల భద్రత, మహిళా సాధికారత
3) మహిళల రక్షణ, మహిళలకు ఉపాధి కల్పన
4) మహిళలకు గృహవసతి, మహిళలకు విద్య

17. **శ్యామాప్రసాద్ ముఖర్జీ రూర్బన్ మిషన్ లక్ష్యం?**
1) గ్రామీణ ప్రాంతాల్లో విద్యుత్ సదుపాయం కల్పన
2) గ్రామీణ ప్రాంతాల్లో పరిశుభ్రత
3) గ్రామీణ సమూహాలను పట్టణ సమూహాలుగా అభివృద్ధి చేయడం



4) పట్టణ ప్రాంతాల్లోని మురికివాడల సమగ్ర అభివృద్ధి

18. **SERP ప్రత్యేకత?**
ఎ. గ్రామీణ పేదరిక నిర్మూలన సొసైటీ
బి. 46.68 లక్షల మంది మహిళలు 4.37 లక్షల స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థిక వ్యవస్థలో క్రియాశీల పాత్ర పోషించడానికి దోహదపడుతున్న సొసైటీ
సి. 2023–24లో స్వయం సహాయక సంఘాలకు రూ.15 వేల కోట్ల రుణాలను పంపిణీ చేసిన సొసైటీ
డి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పేదలకు రూ.10 వేల కోట్ల రుణాలను అందించి 2026 నాటికి రాష్ట్రంలో పేదరికాన్ని 18 శాతానికి తగ్గించాలని లక్ష్యంగా పెట్టుకున్న సొసైటీ
1) ఎ, బి 2) బి, సి, డి
3) ఎ, బి, సి 4) ఎ, బి, సి, డి

19. **కేంద్ర ప్రభుత్వం 2018లో ప్రారంభించిన ఆకాంక్షిత జిల్లా కార్యక్రమం (అస్పిరేషనల్ డిస్ట్రిక్ట్ ప్రోగ్రామ్)లో భాగంగా తెలంగాణలో ఎంపికయిన జిల్లాలు?**
1) కుమ్రంభీం ఆసిఫాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి
2) ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల
3) వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం
4) మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూలు, వనపర్తి

20. **తెలంగాణ స్టేట్ ప్రోగ్రామ్ ఫర్ ర్యాపిడ్ ఇంక్యుబేషన్ ఆఫ్ దళిత్ ఎంటర్‌ప్రెన్యూర్స్ (టీ ప్రైడ్) లక్ష్యం?**
1) షెడ్యూల్డ్ కులాలకు అన్ని రకాల సహాయాన్ని అందించడం
2) దళిత పారిశ్రామికవేత్తలను ఆర్థికంగా ప్రోత్సహించడం
3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల మహిళలు, వికలాంగుల వర్గానికి చెందిన ఔత్సాహికులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించడం
4) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన ఔత్సాహికులు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రోత్సాహకాలను అందించడం

21. **రాష్ట్రంలో చేనేత రంగాన్ని ఆదుకోవాలనే లక్ష్యంతో మరమగ్గాల యూనిట్ యజమానులు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సవాళ్లను అర్థం చేసుకోవడానికి, సమస్యలను పరిష్కరించడానికి రూపొందించిన యాప్?**
1) టీ నేతన్న 2) టీ చేనేత
3) టీ చేనేత వికసిత్ 4) టీ చేనేత రక్షణ్

22. **టీ యాప్ ఫోలియో అనేది...**
1) తెలంగాణ ప్రభుత్వంలోని 28 విభాగాల్లో 267 సేవలను అందించే సమీకృత సాఫ్ట్‌వేర్ అప్లికేషన్
2) తెలంగాణ ప్రభుత్వంలోని ఆర్థిక శాఖ బిల్లుల పేమెంట్ కోసం రూపొందించిన సాఫ్ట్‌వేర్
3) తెలంగాణ ప్రభుత్వంలోని పోలీస్ శాఖ నేరాల తీవ్రతను అంచనా వేయడానికి రూపొందించిన సాఫ్ట్‌వేర్
4) తెలంగాణ ప్రభుత్వంలోని సంక్షేమ మంత్రిత్వ శాఖ మహిళలు, ట్రాన్స్‌జెండర్స్, వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం రూపొందించిన సాఫ్ట్‌వేర్

23. **తెలంగాణ అధికారిక డిజిటల్ వ్యాలెట్?**
1) టీ రూపీ 2) టీ వ్యాలెట్
3) టీ ఎకానమీ 4) టీ డిజిటల్

24. **తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సైబర్ కాంగ్రెస్ ప్రాజెక్ట్ లక్ష్యం?**
1) మహిళా భద్రత విభాగం ద్వారా పాఠశాల వయసు పిల్లలకు ఆన్‌లైన్ ప్రమాదాలపై నిర్మాణాత్మక ఇంటర్నెట్, మొబైల్ వినియోగంపై అవగాహన కల్పించడం
2) పోలీస్ విభాగం ద్వారా నేరస్తులకు కౌన్సిలింగ్ అందించడం
3) స్పెషల్ రిజర్వ్ పోలీస్ యంత్రాంగం ద్వారా మూఢనమ్మకాలపై అవగాహన కల్పించడం
4) డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదైన వారికి కౌన్సిలింగ్ అందించడం

25. **ట్రాన్స్‌జెండర్లకు సంబంధించిన హక్కులను రక్షించడానికి తెలంగాణ పోలీసులు మహిళా భద్రత విభాగంలో ఏర్పాటు చేసిన వ్యవస్థ?**
1) ప్రైడ్ ప్లేస్ సెల్
2) ట్రాన్స్‌జెండర్ ప్రొటెక్షన్
3) ప్రైడ్ ప్రొటెక్షన్ మెకానిజం
4) ప్రైడ్ యాక్షన్ సెల్

26. **ఫ్లోరోసిస్‌కు సంబంధించి సరికాని అంశం?**
1) డీ ఫ్లోరిడేషన్ విధానాన్ని (నల్లగొండ టెక్నిక్) భోపాల్‌లోని నేషనల్ ఎన్విరాన్‌మెంట్ అండ్ ఇంజినీరింగ్ రీసెర్చ్ సంస్థ రూపొందించింది
2) హైదరాబాద్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థ రూపొందించిన కమ్యూనిటీ బేస్డ్ మెంబ్రేన్ సిస్టం ద్వారా తాగునీటిలో ఫ్లోరైడ్ గాఢతను తగ్గించవచ్చు
3) మిషన్ భగీరథ కార్యక్రమం ద్వారా ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నారు
4) యాదాద్రిభువనగిరి జిల్లాలో ఫ్లోరైడ్ సమస్యపై పరిశోధన చేయడానికి చౌటుప్పల్ సమీపంలో రీజినల్ ఫ్లోరైడ్ మిటిగేషన్ రీసెర్చ్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు

27. **నిబంధన 244(2) ప్రకారం 6వ షెడ్యూల్ పరిధిలోని రాష్ట్రాలు?**
1) అసోం, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం, త్రిపుర
2) అసోం, మేఘాలయ, మిజోరం, త్రిపుర
3) మేఘాలయ, మణిపూర్, త్రిపుర, నాగాలాండ్
4) నాగాలాండ్, సిక్కిం, త్రిపుర, మణిపూర్

28. **ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో రూపొందించిన గిరిజన భూముల అన్యాక్రాంత నిరోధక చట్టం- 1959ని ఎప్పుడు సవరించారు?**
1) 1965 2) 1970
3) 1980 4) 1986

29. **సార్క్ ప్రతిపాదించిన బాలికా దశాబ్దం?**
1) 2000–09 2) 2001–10
3) 2002–11 4) 2003–12

30. **తెలంగాణలో మైనారిటీల సామాజిక, ఆర్థిక, విద్యా సంబంధిత అంశాలను అధ్యయనం చేయడానికి 2015లో ఏర్పాటు చేసిన అంశం?**
1) మహ్మద్ అక్తర్ కమిటీ
2) మహ్మద్ యూనస్ కమిటీ
3) జీ సుధీర్ కమిటీ
4) జీ సుబ్రమణ్యం కమిటీ

31. **ప్రధాన మంత్రి జన్‌జాతీయ్ ఉన్నత్ గ్రామ్ అభియాన్ లక్ష్యం?**
1) దేశంలోని 63 వేల గ్రామాల్లోని గిరిజనుల (5 కోట్ల మంది) సామాజిక ఆర్థిక వికాసం
2) దేశంలోని 56 వేల గ్రామాల్లోని దళితుల (12 కోట్ల మంది) సామాజిక ఆర్థిక వికాసం
3) ఈశాన్య రాష్ట్రాల్లోని గిరిజనుల సామాజిక ఆర్థిక వికాసం
4) దేశంలో వెనుకబడిన తరగతుల జనాభా ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన

32. **2024–25 బడ్జెట్‌లో ప్రతిపాదించిన పీఎం ఆవాస్ యోజన పట్టణ 2.0 లక్ష్యం?**
1) రూ.20 లక్షల కోట్ల పెట్టుబడితో 3 కోట్ల పట్టణ పేదలు, మధ్యతరగతి కుటుంబాల నివాస అవసరాలను తీర్చడం
2) రూ.10 లక్షల కోట్ల పెట్టుబడితో కోటి పట్టణ పేదలు, మధ్యతరగతి కుటుంబాల నివాస అవసరాలను తీర్చడం
3) రూ.5 లక్షల కోట్ల పెట్టుబడితో 50 లక్షల పట్టణ పేదలు, దిగువ మధ్యతరగతి కుటుంబాల నివాస అవసరాలను తీర్చడం
4) రూ.3 లక్షల కోట్ల పెట్టుబడితో 30 లక్షల పట్టణ నిరుపేదలు, సంచార జాతుల కుటుంబాల నివాస అవసరాలను తీర్చడం

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1-2, | 2-1, | 3-1, | 4-2, |
| 5-4, | 6-4, | 7-2, | 8-3, |
| 9-3, | 10-4, | 11-3, | 12-4, |
| 13-1, | 14-2, | 15-1, | 16-2, |
| 17-3, | 18-3, | 19-1, | 20-3, |
| 21-1, | 22-1, | 23-2, | 24-1, |
| 25-1, | 26-1, | 27-2, | 28-2, |
| 29-2, | 30-3. | 31-1, | 32-2. |

**నూతనకంటి వెంకట్**
పోటీ పరీక్షల నిపుణులు
ఆర్గనైజింగ్ సెక్రటరీ
గ్రూప్–1 అధికారుల సంఘం
9849186827

